

స్వచ్ఛంద సంస్థల కృషి అభినందనీయం

ఏలూరు: సేవే పరమావధిగా పని చేస్తున్న స్వచ్ఛంద సంస్థల కృషి అభినందనీయమని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అన్నారు. కలెక్టర్ ఛాంబర్ లో శుక్రవారం మానవతా సంస్థ తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం ల్యూకో సైట్ ఫిల్టర్ బ్యాగ్‌ల నిమిత్తం రూ.25 వేలు విరాళంగా అందించింది. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ సాటి మనుషులకు సేవలందించేందుకు స్వచ్ఛంద సేవలు ముందుకురావడం అభినందనీయమన్నారు. స్వచ్ఛంద సంస్థల సహకారంతో జిల్లాలో ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టామన్నారు. కోవిడ్ వంటి విపత్కర పరిస్థితుల్లో స్వచ్ఛంద సంస్థలు అందించిన సేవలు మరువలేనివన్నారు. విరాళం అందించిన మానవత సంస్థ ఏలూరు యూనిట్ డైరెక్టర్, దీపక్ నెక్స్‌జెన్ సంస్థ ఎమ్‌డి అడుసుమిల్లి వెంకట సుబ్రహ్మణ్యంను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో మానవత సంస్థ సభ్యులు ఆలపాటి నాగేశ్వరరావు, భాస్కరరావు, అడుసుమిల్లి నిర్మల, పీడీ.రత్నాకరరావు, అజయ్ బాబు, ఎ.మోహిని పాల్గొన్నారు.


జంగారెడ్డిగూడెంలో ప్రదర్శన


బుట్టాయగూడెంలో ప్రదర్శన

మోడీ ప్రభుత్వ రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై

కదంతొక్కిన జనం

పలుచోట్ల ప్రదర్శనలు, రాస్తారోకోలు

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా ఏలూరులో భారీ ప్రదర్శన నిర్వహించి, అనంతరం రాస్తారోకో నిర్వహించారు. కేంద్ర కార్మిక సంఘాలు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో స్థానిక జ్యుట్‌మిల్లు సెంటర్ నుండి పాత బస్టాండ్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శనలో కార్మికులతోపాటు ఆటో డ్రైవర్లు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాత బస్టాండ్ సెంటర్లో రాస్తారోకో చేపట్టారు. కార్మికులందరికీ కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, ప్రభుత్వరంగ సంస్థల ప్రయివేటీకరణ ఆపాలని, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని, రైతు వ్యతిరేక నల్ల చట్టాలు పూర్తిగా రద్దు చేయాలని, రైతాంగం పండించిన పంటకు మద్దతు ధర ఇవ్వాలని, ఉపాధి హామీ పనులను 200 రోజులకు పెంచాలని పెద్దఎత్తున నినదించారు. ఈ సందర్భంగా సిఐటియు, ఐఎఫ్‌టియు, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శులు డిఎన్‌విడి.ప్రసాద్, బి.వెంకట్రావు, ఆర్.శ్రీనివాసడాంగే మాట్లాడుతూ రైతు, కార్మిక వ్యతిరేక మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటుతున్నాయన్నారు. ప్రజల కోసం కాకుండా అంబానీ, అదాని వంటి కార్పొరేట్ల కోసమే నరేంద్ర మోడీ ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. 75 ఏళ్లుగా పోరాడి సాధించిన కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్‌ల పేరుతో నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు ఎ.రవి, ఎం.కృష్ణచైతన్య, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహన్‌రావు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు కె.శ్రీనివాస్, బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతుల పోరాటంపై బిజెపి ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించడం అన్యాయమన్నారు. పంటలకు కనీస మద్దతు ధర గ్యారెంటీ చట్టాన్ని తెస్తామని, 2021 విద్యుత్ చట్ట సవరణ బిల్లు వెనక్కి తీసుకుంటామని రైతాంగానికి ప్రభుత్వం హామీ ఇచ్చినా ఇప్పటి వరకూ ఎటువంటి చర్యలూ తీసుకోకపోవడం ఫలితంగా రైతాంగం పెద్దఎత్తున ఉద్యమిస్తున్నారన్నారు. తక్షణమే రైతాంగంతో చర్చించి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాస్తారోకో వల్ల పాత బస్టాండ్ సెంటర్లో ట్రాఫిక్ పెద్దఎత్తున స్తంభించింది. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు కె.కృష్ణమాచార్యులు, పుప్పాల కన్నబాబు, ఎ.అప్పలరాజు, భజంత్రీ శ్రీనివాసరావు, కడుపు కన్నయ్య, మహిళా సమాఖ్య నాయకులు వి.శ్యామల, ఎం.యామిని, పొట్టేలు పెంటయ్య, బుగ్గల ప్రభాకర్, వి.దత్తు, డి.లక్ష్మణమూర్తి, కాటూరి శ్రీధర్, పి.పోతురాజు, ఐఎఫ్‌టియు నాయకులు యర్రా శ్రీనివాసరావు, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు కాకి నాని, ఎం.అప్పారావు, జి.రాంబాబు, సిఐటియు నాయకులు వి.సాయిబాబు, బి.జగన్నాథం, పి.కిశోర్, జె.గోపీ, వివిఎస్.ప్రసాద్, దేవి, రజని, భవాని, కనకారావు, ఇందిర, కమల, శ్రీరామప్రసాద్, ఇస్సాక్, సత్యనారాయణ పాల్గొన్నారు.


ఏలూరులో రాస్తారోకో

నూజివీడు రూరల్: నూజివీడులోని పెద్ద గాంధీ బొమ్మ సెంటర్లో సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జమలయ్య, ఎఐటియుసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చలసాని వెంకట రామారావు, మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి.రాజు, నేతలు ఎన్ఆర్.హనుమాన్లు, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు ఎన్.నరసింహ, ఎకెడి.ప్రసాద్, పిఎసిఎస్ జిల్లా కార్యదర్శి అక్కినేని రాజా, రైతు సంఘం సీనియర్ నాయకులు కొమ్మన నాగేశ్వరరావు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బిడి.రవికుమార్, సిపిఐ (ఎంఎల్) నాయకులు డి.హరినాథ్, ఎఐటియుసి నేత చాట్ల పుల్లారావు, రైతు సంఘం నేతలు ఎం నాగేంద్రరావు, ఎ.ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.


ఏలూరులో ఆటోల ర్యాలీ

చింతలపూడి: చింతలపూడిలో బైపాస్ రోడ్డు వద్ద నుంచి పాత బస్టాండ్, బోసు బొమ్మ సెంటర్ మీదుగా ఫైర్‌స్టేషన్ సెంటర్ వరకు సిఐటియు, ఎఐటియుసి, ఎపి రైతుసంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యాన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఫైర్ స్టేషన్ వద్ద జరిగిన చేపట్టిన రాస్తారోకోనుద్దేశించి సిఐటియు మండల అధ్యక్షులు నత్త వెంకటేశ్వరరావు, ఎఐటియుసి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి తొర్లపాటి బాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా అధ్యక్షులు పుల్లూరి సోమశేఖర్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌వి.సత్యనారాయణ, ఎపి కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి దొంత కృష్ణ మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య, ముఠా కార్మికులు, మున్సిపల్ కార్మికులతోపాటు ఆయా సంఘాల నేతలు బాలరాజు, డి.సత్యనారాయణ, ముల్ల గిరి, అలెగ్జాండర్, జి.అంజమ్మ, మంగ, బి.సరోజిని, మాణిక్యం, జి.సరళ, బి.సరళ తదితరులు పాల్గొన్నారు.

బుట్టాయగూడెం: బుట్టాయగూడెంలో సిపిఎం, సిపిఐ, న్యూడెమోక్రసీ, అఖిల భారత రైతుసంఘం, ఎకెఎంఎస్, గిరిజన సంఘం, రైతుసంఘం, సిఐటియు, ఐఎఫ్‌టియు, ఎఐటియుసి ఆధ్వర్యాన గ్రామీణ బంద్ విజయవంతంగా సాగింది. ఎఐకెఎంఎస్ నాయకులు తగరం బాబురావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు కారం రాఘవ, మొడియం నాగమణి, తెల్లం రామకృష్ణ, కారం దారయ్య, కట్టం వీరాస్వామి, బన్నె వినోద్ మాట్లాడారు. కార్యక్రమంలో కచ్చుల పోతిరెడ్డి, తామా ముత్యాలమ్మ, పోలోజు నాగేశ్వరరావు, కాగడ కన్నారావు, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెంలో కార్మిక, రైతుసంఘాల ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం బస్టాండ్ ఆవరణలో బహిరంగ సభలో పలువురు నేతలు మాట్లాడారు. తొలుత బుట్టాయిగూడెం సెంటర్ నుండి గంగానమ్మ గుడి, మసీదు సెంటర్ మీదుగా ఆర్‌టిసి బస్టాండు వరకూ ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా సభకు సిపిఐ నాయకులు జెవి.రమణరాజు అధ్యక్షత వహించగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.జీవరత్నం, ఐఎఫ్‌టియు రాష్ట్ర కోశాధికారి కెవి.రమణ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కుంచె వసంతరావు, కాంగ్రెస్ నాయకులు మద్దాల ప్రసాద్, అఖిల భారత రైతుకూలీ సంఘం నాయకులు సాలి రాజశేఖర్, రైతుకూలీ సంఘం నాయకులు కొండా రాము, సాయి, ట్రక్కుఆటో యూనియన్ నాయకులు ఎ.చక్రవర్తి, సిఐటియు నాయకులు సుభాషిణి, ఎఐకెఎంఎస్ నాయకులు కడిమి పీరయ్య మాట్లాడారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నేతలు మంచిలి రాజు, కె.విష్ణు, జి.బాలయేసు, జి.సూర్యారావు, బొడ్డు రాంబాబు, అందుగల ప్రభాకర్, బి.బాలరాజు, జి.విమల, పగలపాటి కాశి, వీరవల్లి సోమేశ్వరరావు, ఆరుగొల్ల చక్రవర్తి, జీడిగంటి రామారావు, మద్దిపాటి శ్రీను, సముద్రాల బాలసుందరం, కె.సుందర్రావు, బోడ ఏసుపాదం, కామన సత్యనారాయణ, చిట్టిబోయిన ఆంజనేయులు, రామచంద్రరావు ఏసు, భాషా, పండు, గండే శ్రీను పాల్గొన్నారు.


నూజివీడులో..


చింతలపూడిలో..



సమర్థవంతంగా ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు

కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

ప్రజాశక్తి - ఏలూరు

జిల్లాలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా సమర్థవంతంగా ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకు తెలిపారు. రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణ సంసిద్ధతపై శుక్రవారం రాత్రి అమరావతి నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఏలూరు కలెక్టరేట్ నుంచి కలెక్టర్‌తోపాటు జిల్లా ఎస్‌పి డి.మేరీప్రశాంతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా మాట్లాడుతూ రాష్ట్రంలో త్వరలో సాధారణ ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడనున్న దృష్ట్యా ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది వివరాలు అప్‌డేట్ చేయాలన్నారు. ఎన్నికల సిబ్బందికి శిక్షణ, భద్రతా ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాల్లో కనీస ప్రాథమిక సౌకర్యాలు, ఫొటో ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, రవాణా సౌకర్యాలు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణపై తీసుకున్న చర్యలను కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ వివరించారు. ఎన్నికల సిబ్బందికి వివిధ అంశాల్లో ప్రాథమిక శిక్షణ అందించామని, నెలాఖరులోగా పూర్తిస్థాయిలో శిక్షణ అందిస్తామని తెలిపారు. పోలింగ్ కేంద్రాలు అన్నింటిలో విద్యుత్, టాయిలెట్లు, మంచినీటి సదుపాయం వంటి కనీస ప్రాథమిక వసతులు ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎస్‌పితో సమన్వయం చేసుకుంటున్నామన్నారు. జిల్లా ఎస్‌పి డి.మేరీప్రశాంతి మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల నిర్వహణకు పోలీస్ బందోబస్తు, శిక్షణ కార్యక్రమాలు, భద్రతా ప్రణాళికను వివరించారు. కార్యక్రమంలో డిఆర్ఒ డి.పుష్పమణి పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటుహక్కు పునాది

డిపిఒ తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్

ప్రజాశక్తి - ఏలూరు

ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు హక్కు పునాది వంటిదని, ఎథికల్ ఓటింగ్ లక్ష్యంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా స్వీప్ నోడల్ అధికారి తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్ అన్నారు. స్వీప్ కార్యాచరణలో భాగంగా శుక్రవారం జిల్లాలో ఏలూరు సెయింట్ ఆన్స్ మహిళా కళాశాల, చింతలపూడి, బుట్టాయిగుడెం, జంగారెడ్డిగూడెం, కామవరపుకోట, కైకలూరు, ఉంగుటూరు డిగ్రీ కాలేజీల్లో జిల్లా స్వీప్ నోడల్ అధికారి ఆధ్వర్యంలో ఓటర్ల చైతన్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో డిపిఒ శ్రీనివాస్ విశ్వనాథ్ మాట్లాడుతూ పట్టణ ఓటర్లు పూర్తిస్థాయిలో పోలింగ్‌కు వెళ్లే విధంగా ప్రోత్సాహించడానికి స్వీప్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పట్టణ నవ యువ ఓటర్లకు అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. అక్షరమాల కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ మెర్సీ, వివిధ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న డిపిఒ విశ్వనాథ్

బాలికలు బాగా చదవాలి : డిఇఒ ఎస్.అబ్రహాం

ప్రజాశక్తి - భీమడోలు

బాలికలు బాగా చదివి తమ కాళ్లపై తాము నిలబడేలా తయారవ్వాలని డిఇఒ ఎస్.అబ్రహాం సూచించారు. ప్రతి బాలికా అర్థాంతరంగా చదువు మానకుండా పర్యవేక్షించాలని ఉపాధ్యాయులకు సూచించారు. మండలంలోని ఆగడాలలంక జిల్లా పరిషత్ ఓరియంట్ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రం నిర్వహణకు అవసరమైన సౌకర్యాలను తనిఖీ చేశారు. పాఠశాలకు నెట్ సౌకర్యం లేకపోవడం గుర్తించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంఎ.సత్యనారాయణ మాట్లాడుతూ ట్యాబ్‌ల ద్వారా బైజూస్ పాఠాలు బోధించేందుకు నెట్ సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నామన్నారు. ప్రత్యామ్నాయంగా ఉపాధ్యాయులు తమ సెల్‌ఫోన్ల ద్వారా ద్వారా ఆ సౌకర్యాన్ని కల్పించే ప్రయత్నాలను చేస్తున్నారని తెలిపారు. దీనిపై డిఇఒ మాట్లాడుతూ సిగ్నల్స్ అందుబాటులో ఉన్న ఇతర నెట్‌వర్క్‌లను వినియోగించుకోవాలన్నారు. పాడైన ట్యాబ్‌ల స్థానంలో కొత్తవి సరఫరా చేసేందుకు పాఠశాల యాజమాన్యం గ్రామ సచివాలయాలను సంప్రదించాలని కోరారు. తొమ్మిదో తరగతి విద్యార్థులతో కొద్దిసేపు మాట్లాడి మధ్యాహ్న భోజనం అమలు తీరును పరిశీలించారు.


విద్యార్థులతో మాట్లాడుతున్న డిఇఒ

కొనసాగిన ఉద్యోగుల ఆందోళనలు



ఏలూరులో..

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ప్రభుత్వం నుంచి ఉద్యోగులకు రావాల్సిన ఆర్థిక బకాయిల సాధనకు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల జెఎసి చేపట్టిన దశలవారీ ఆందోళనల్లో భాగంగా శుక్రవారం కలెక్టరేట్ ప్రాంగణంలోని జిల్లా ట్రెజరీ కార్యాలయం వద్ద భోజన విరామ సమయంలో ఉద్యోగులు ప్ల కార్డులు పట్టుకుని తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జెఎసి జిల్లా ఛైర్మన్ చోడగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు చెల్లించి, న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. ఈ నెల 20న కలెక్టరేట్ వద్ద మహాధర్నాలో అంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అత్యధికంగా మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

నూజివీడు రూరల్: స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద జెఎసి ఆధ్వర్యాన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగుల జెఎసి కార్యదర్శి సునీల్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు భోజన విరామ సమయంలో ప్లకార్డులు పట్టుకుని నిరసన తెలిపారు.


నూజివీడులో..


వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్

ఎంప్లాయీస్ గ్రీవెన్స్‌లో 14 అర్జీలు స్వీకరణ

కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

ప్రజాశక్తి - ఏలూరు

ఉద్యోగులు మరింత స్వేచ్ఛగా, సమర్థవంతంగా పని చేయడానికి ఉద్యోగుల గ్రీవెన్స్ కార్యక్రమం తోడ్పడుతుందని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో ఉద్యోగుల గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల ఉద్యోగుల నుండి విజ్ఞాపనలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్నవెంకటేష్ మాట్లాడుతూ ఉద్యోగులకు ఉన్న సర్వీస్ సమస్యలు పరిష్కారమైతే వారు మరింత స్వేచ్ఛాయుత వాతావరణంలో పని చేయడానికి దోహద పడుతుందన్నారు. ఉద్యోగుల సర్వీసు మేటర్స్, పెన్షన్ సమస్యలు, ఆర్థికపరమైన అంశాలు, క్రమశిక్షణ కేసులు తదితర సమస్యలపై విజ్ఞాపనలను ఉద్యోగుల గ్రీవెన్స్‌లో అందజేసి సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ విషయమై జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి ఆయా శాఖల ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. ఉద్యోగుల గ్రీవెన్స్‌లో 14 దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ డి.పుష్పమణి, కలెక్టరేట్ ఎఒ కె.కాశీవిశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రతి వాహనాన్నీ క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

చెక్‌పోస్ట్ గుండా వెళ్లే ప్రతి వాహనాన్నీ క్షుణ్ణంగా తనిఖీ చేయాలని మార్కెటింగ్ శాఖ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్, విజిలెన్స్ అధికారి పి.లావణ్య అన్నారు. శుక్రవారం సాయంత్రం జీలుగుమిల్లిలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ చెక్‌పోస్ట్‌ను వార్షిక తనిఖీల్లో భాగంగా ఆమె సందర్శించారు. చెక్‌పోస్ట్‌లో పలు దస్త్రాలను ఆమె పరిశీలించారు. అనంతరం సిబ్బంది పని తీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంవత్సరానికి రూ.2.50 లక్షల సెస్ వసూలు చేయాల్సి ఉండగా రూ.2.19 లక్షల వరకు సెస్ వసూలు చేసినట్లు తెలిపారు. మిగిలిన మొత్తాన్ని మార్చి నెలాఖరులోపు పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ఏలూరు మార్కెటింగ్ శాఖ సెక్రటరీ శారద రాణి, పోలవరం శాఖ సెక్రటరీ మోహన్‌రావు, చింతలపూడి సెక్రటరీ భాషా, సూపర్‌వైజర్ హేమసాయి పాల్గొన్నారు.


తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

నేడు ఎస్‌సి కమిషన్ ఛైర్మన్ రాక

ప్రజాశక్తి - భీమడోలు

రాష్ట్ర ఎస్‌సి కమిషన్ ఛైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ ఈ నెల 17న శనివారం భీమడోలు మండలంలో పర్యటించనున్నారు. మధ్యాహ్నం నాలుగు గంటలకు కోరుకొల్లు గ్రామానికి చేరుకుంటారు. ఆ గ్రామంలో ఎస్‌సి కుటుంబానికి చెందిన భూమికి సంబంధించి ఆక్రమణపై విచారణ జరుపుతారు. సాయంత్రం ఐదు గంటలకు కోరుకొల్లు నుంచి బయలుదేరి విజయవాడ వెళ్తారు.

'గ్రామీణ విద్యార్థులను ప్రోత్సహించడమే లక్ష్యం'

చింతలపూడి: గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం ఉన్న విద్యార్థులను ప్రోత్సహించటం ఎయిమ్ వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర ఫైర్ అండ్ డిజాస్టర్ డిజిపి సునీల్ కుమార్ లక్ష్యమని ఎయిమ్ జిల్లా కన్వీనర్ వాసు ఆనంద్, మండల కన్వీనర్ రాజేంద్ర కుమార్ అన్నారు. మండలంలోని సుబ్బంపేటకు చెందిన తగరం మధు స్పోర్ట్స్ అథారిటీ బెంగళూరుకు సెలెక్ట్ అయినా ఆర్థిక పరిస్థితులు సహకరించకపోవడంతో ఎన్ఎస్ రాష్ట్ర నాయకులు ఎన్ఎస్ రాజేంద్ర దృష్టికి తీసుకురాగా వెంటనే పివి.సునీల్ కుమార్‌ని సహాయం అడగగా ఆయన వెంటనే స్పందించారు. ఖర్చంతా పెట్టుకుంటానని భరోసా ఇచ్చారు. ముందుగా రూ.20 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్ నాయకులు గొంది రాజు, చెన్నారావు పాల్గొన్నారు.

ఎలుకల నిర్మూలనా చర్యలు చేపట్టాలి

మండల వ్యవసాయాధికారిణి ఉషారాణి

భీమడోలు: వ్యక్తిగతం కన్నా సామూహికంగా ఎలుకల నిర్మూలనా చర్యలు చేపడితే సత్ఫలితాలు వస్తాయని భీమడోలు వ్యవసాయ అధికారిణి ఉషారాణి తెలిపారు. మండలంలో వరి సాగు జరుగుతున్న 14 రైతు భరోసా కేంద్రాల పరిధిలో శుక్రవారం సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమంలో భాగంగా ఎలుకల నిర్మూలన మందును పంపిణీ చేశారు. భీమడోలులో కార్యక్రమాన్ని ఎడి ప్రారంభించగా ముఖ్యఅతిథిగా రైతు సలహా కమిటీ మండల ఛైర్మన్ పసుపులేటి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉషారాణి మాట్లాడుతూ సుమారు 13 వేల ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు జరుగుతుందన్నారు. ఎకరా పరిధిలో 15కు మించి ఎలుక కన్నాలు కనపడితే ఎలుకల నిర్మూలన చర్యలను చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయాల వ్యవసాయ సహాయకులు రూపా దేవి, శ్రీలత పాల్గొన్నారు.

డిఎస్‌సి శిక్షణార్థులకు వసతి కల్పించాలని వినతి

బుట్టాయగూడెం: మారుమూల ప్రాంతం నుంచి ఐటిడిఎ కేంద్రానికి వచ్చి శిక్షణ పొందుతున్న డిఎస్‌సి అభ్యర్థులకు ఉచిత వసతి కల్పించాలని ఎటిఎ రాష్ట్ర అధ్యక్షులు జలగం రాంబాబు కోరారు. 2024 డిఎస్‌సి శిక్షణ పొందుతున్న ఆదివాసీ అభ్యర్థులకు వసతి సౌకర్యం కల్పించి శిక్షణ తరగతులు నిర్వహించాలని కోరుతూ శుక్రవారం కెఆర్ పురం ఐటిడిఎ పిఒ సూర్యతేజ్‌కి ఆదివాసీ టీచర్ అసోసియేషన్(ఎటిఎ) రాష్ట్ర అధ్యక్షులు జలగం రాంబాబు, ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు కొమరం వెంకటేశ్వరరావు వినతిపత్రం అందజేశారు. ఈ విషయంపై వారు సానుకూలంగా స్పందించి దూర ప్రాంత విద్యార్థులకు కోచింగ్‌తో పాటు వసతి సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా గౌరవ అధ్యక్షులు సోడెం మల్లయ్య పాల్గొన్నారు.

'ఎంఎల్‌ఎ అభ్యర్థిగా ఎస్‌సిని నియమించాలి'

చింతలపూడి : చింతలపూడి నియోజకవర్గ అభ్యర్థిగా మాల సామాజికవర్గానికి చెందిన వారిని ప్రకటించాలని శుక్రవారం భారీ సంఖ్యలో మంగళగిరి టిడిపి కార్యాలయానికి చింతలపూడి నియోజకవర్గం మాల సామాజికవర్గం నాయకులు తరలి వెళ్లి టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్న నాయుడుకి వినతి సమర్పించారు. నియోజకవర్గంలో ఎంఎల్‌ఎ సీటు మాలలకు కేటాయించాలని టిడిపి మాల సామాజిక వర్గ నాయకులు డిమాండ్ చేశారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్‌సి సెల్ పార్లమెంట్ సెక్రటరీ దార వీరేంద్ర, రాజారత్నం, యేసు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాల పరిశీలన

నూజివీడు రూరల్: మండలంలోని పల్లెర్లమూడి గ్రామంలో అక్రమ నిర్మాణాలపై సర్పంచికి నోటీసులు జారీ చేసినట్లు నూజివీడు డివిపిఒ సుందరి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో అక్రమంగా జరుగుతున్న నిర్మాణాలను పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వరరావుతో కలిసి ఆమె క్రమంగా పరిశీలించారు. సర్పంచి సొమ్ము రేఖను నిర్మాణాలపై ప్రశ్నించగా బస్సు షెల్టర్ నిర్మిస్తున్నట్లు వివరణ ఇచ్చారని, అనుమతులు తీసుకున్న తరువాత పనులు ప్రారంభించాలని, అంతవరకూ నిర్మాణ పనులు నిలుపు చేయాలని ఆమె ఆదేశించారు.

ఓట్ ఫర్ ఒపిఎస్ పోస్టర్ ఆవిష్కరణ

కుక్కునూరు : కుక్కునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో చలో విజయవాడ ఓట్ ఫర్ ఒపిఎస్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎపి సిపిఎస్ ఇఎ రాష్ట్ర కార్యదర్శి ఎన్.నాగ దుర్గారావు మాట్లాడుతూ సిపిఎస్, జిపిఎస్ విధానం రద్దు కోరుతూ ఈనెల 18న చలో విజయవాడ ఓట్ ఫర్ ఒపిఎస్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.బాలకృష్ణ, శ్యాం ప్రసాద్, సత్యనారాయణ, పద్మావతి పాల్గొన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష'ను సద్వినియోగం చేసుకోవాలి

జీలుగుమిల్లి: జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ కెవిఎస్.మంగతాయారు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని స్వర్ణవారి గూడెం పంచాయతీలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం కోసమే ప్రభుత్వం ఆరోగ్య సురక్ష శిబిరాలను ఏర్పాటు చేసిందన్నారు. శిబిరానికి వచ్చిన వారికి పలు రకాల వైద్యపరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి నుపా వెంకటేశ్వరావు, వైద్య సిబ్బంది డిఎస్, సల్మా సుల్తానా, రేవతి, ఇఒపిఆర్‌డి నిఖిల్ మధు శరత్, పంచాయతీ సెక్రెటరీ, సతీష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేరాలు - ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో విద్యార్థికి గాయాలు

ముదినేపల్లి: రోడ్డు ప్రమాదంలో విద్యార్థి గాయపడిన సంఘటన శుక్రవారం మండలంలోని సింగరాయపాలెంలో జరిగింది. సేకరించిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బట్రాజు జస్వంత్ కుమార్ స్థానిక యుపి స్కూల్లో ఐదవ తరగతి చదువుతున్నాడు. ఉదయం సైకిల్ బయటివీధి రోడ్‌లో వెళుతుండగా ఎదురుగా వస్తున్న ఆర్‌టిసి బస్సు తలుపుకు సైకిల్ హ్యాండిల్ తగలడంతో జస్వంత్ కుమార్ రోడ్డుపై పడిపోయాడు. దీంతో విద్యార్థి తలకు, కాలుకు స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే స్పందించిన ఆర్‌టిసి బస్సు డ్రైవర్ విద్యార్థిని ముదినేపల్లిలోని ప్రయివేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స చేయించారు. ఈ ప్రమాద ఘటనపై పోలీస్ స్టేషన్‌లో ఎలాంటి ఫిర్యాదు నమోదు కాలేదు.

అపస్మారక స్థితిలో మహిళ

కొయ్యలగూడెం: మండలంలోని కన్నయ్యగూడెం గ్రామంలో బండిపై నుంచి జారిపడి మహిళ అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయింది. వివరాల్లోకెళ్తే.. శుక్రవారం ఉదయం వారి బంధువులను పరామర్శించడానికి రాజమండ్రి నుంచి గవరవరం వెళ్తున్న దంపతులు కన్నయ్యగూడెం సమీపంలో స్పీడ్ బ్రేకర్ వద్ద జగరు మట్టి పేరుకుపోవడంతో బండి మీద నుంచి జారి పడిపోయారు. దంపతులు ఇద్దరూ ఒక్కసారిగా పడిపోవడంతో దుర్గ(40) ఆమె వెనక్కి ఒక్కసారిగా తుళ్లిపోవడంతో అపస్మారక స్థితికి వెళ్లిపోయింది. గ్రామస్తులు వెంటనే స్పందించి 108కు సమాచారం అందించడంతో వెంటనే అంబులెన్స్‌లో ద్వారా ఉన్న కొయ్యలగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గ్రీన్ ఫీల్డ్ హై వే నిర్మాణంలో భాగంగా లారీలు మీదుగా మట్టి వేస్తున్న మట్టి రోడ్ మీద పడిపోవడంతో ఇలాంటి ప్రమాదాలు రోజు వరుస సంఖ్యలో జరుగుతున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. ఎన్ని ఫిర్యాదులు చేసిన గ్రీన్ ఫీల్డ్ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి దీనిపై సత్వరం చూపాలని రోడ్డుపై బైఠాయించారు.

షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం

ముసునూరు: మండలంలోని గుళ్లపూడి గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధమయిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గుళ్లపూడిలో పల్లి నాగేశ్వరరావు పూరిల్లు బుధవారం సాయంత్రం దగ్ధమైంది. పల్లి నాగేశ్వరరావు యథావిధిగా తన పని నిమిత్తం పొలానికి వెళ్లి వచ్చేసరికి ఇంటికి పెద్దఎత్తున మంటలు వ్యాపించాయి. స్థానికుల సమాచారంతో హుటాహుటిన ఇంటికి వచ్చిన చూడగా పూరిల్లు పూర్తిగా దగ్ధమై కనిపించింది. పూరిల్లు పూర్తిగా కాలిపోవడంతో కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి తగిన న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. ఈ ఘటనలో పూర్తిగా ఆస్తి నష్టం జరిగింది. ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

పేకాట స్థావరంపై దాడి

చింతలపూడి: మండలంలోని చింతపల్లి గ్రామంలో పేకాట స్థావరాలపై దాడిచేసినట్లు చింతలపూడి ఎస్ఐ కుటుంబరావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ముగ్గురు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.24,200 స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

గ్రామీణ భారత్ బంద్-పారిశ్రామిక సమ్మె సందర్భంగా పలుచోట్ల నిరసన కార్యక్రమాలు, రాస్తారోకోలు

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

ఆదాని, అంబానీలకు మేలు కలిగేలా బిజెపి ప్రభుత్వం పరిపాలిస్తుందని, బిజెపి అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శుక్లబోయిన రాంబాబు తెలిపారు. మండలకేంద్రంలో గ్రామీణ భారత్ బంద్-పారిశ్రామిక సమ్మె నేపథ్యంలో కొయ్యలగూడెం సంతమార్కెట్ వద్ద సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు, ఎఐకెకెఎస్‌డి ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి రావాల్సిన ప్రత్యేక హోదా, ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్యాకేజీ లాంటివి గాలి మాటలుగా మార్చారని కేంద్ర, రాష్ట ప్రభుత్వాలను దుయ్యబెట్టారు. అనంతరం సభ ప్రాంగణం నుంచి కొయ్యలగూడెం మెయిన్ సెంటర్ వరకు ర్యాలీగా వెళ్లి రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జొన్నకుటి వెంకటేశ్వరరావు, తాడిగడప ఆంజనేయ రాజు, ఆకుల దుర్గారావు, ఎస్.శివ కుమార్, అంగన్వాడీ వర్కర్స్ ఎస్.శివరత్న కుమారి, కె.నగవేని, జ్యోతి, అడపా జ్యోతి పాల్గొన్నారు.


భీమడోలులో..

ఉంగుటూరు: దేశవ్యాప్త నిరసన కార్యక్రమాల్లో భాగంగా కార్మికుల, రైతుల, అసంఘటిత రంగ సమస్యలు పరిష్కరించాలని మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యాన శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. చేబ్రోలు నుంచి ఆటో కార్మికులు ఉంగుటూరుకు ర్యాలీగా చేరుకున్నారు. ఉంగుటూరు సెంటర్‌లో కొద్దిసేపు ఆటోలతో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా పూర్వ అధ్యక్షులు గుడిపాటి నరసింహారావు, రైతుసంఘం నాయకులు గుత్తికొండ కృష్ణారావు, సిఐటియు నాయకులు కొర్ని అప్పారావు, ఆటో యూనియన్ నాయకులు ఎం.నాగరాజు, జి.నరేష్, అంగన్వాడీ యూనియన్ నాయకులు సుజాత, మణికంఠ మాట్లాడారు. ప్రధాన రహదారి నుంచి ఎంఆర్‌ఒ ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి డిప్యూటీ తహశీల్దార్ బి.దుర్గాప్రసాద్‌కు వినతిని అందజేశారు.

భీమడోలు: దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మండలంలో గ్రామీణ భారత్ బంద్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. రైతు, కార్మిక సంఘాల సమన్వయ కమిటీ, సిఐటియు, సిపిఎం ఇతర సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా కార్మిక, కర్షకులు భీమడోలు పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. భీమడోలు జంక్షన్ నుంచి ప్రారంభమైన ర్యాలీ గాంధీ బొమ్మ సెంటర్, సంతపేట మీదుగా భీమడోలు జంక్షన్‌కు తిరిగి చేరుకుంది. అక్కడ మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజుతో పాటు పలువురు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది రంగరాజు, రైతు సంఘం నేత కట్టా భాస్కరరావు, సిపిఎం నేతలు బి.నాగరాజు, ఎం.వీర్రాజు, సిఐటియు నాయకులు జి.స్వర్ణకుమారి, నయోమి పాల్గొన్నారు.

ముసునూరు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ దేశ వ్యాప్తంగా కార్మిక సంఘాలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో గ్రామీణ భారత్ బంద్ సందర్భంగా శుక్రవారం ముసునూరు మండపం సెంటర్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. సిఐటియు జిల్లా కార్యదర్శి జి.రాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు


కలిదిండిలో ర్యాలీ..

దుర్గారావు, రమేష్, వెంకటేశ్వరరావు, నాగరాజు, ప్రభాకర్ తిరుపతిరావు, వంశీ, శివప్రసాద్, పోతురాజు పాల్గొన్నారు.

జీలుగుమిల్లి: కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త గ్రామీణ భారత్ బంద్‌లో భాగంగా శుక్రవారం జీలుగుమిల్లి మండలంలో చేపట్టిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. మండలంలోని వ్యాపార, వాణిజ్య దుకాణాలు, పలు ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, ప్రయివేటు కార్యాలయాలను మూయించారు. అనంతరం జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు. జాతీయ రహదారి నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి, తహశీల్దార్ కార్యాలయంలో డిటి సందీప్‌కి వినతిని సమర్పించారు. సిపిఎం మండల కార్యదర్శి తెల్లం దుర్గారావు, న్యూ డెమోక్రసీ కార్యదర్శి వెట్టి సుబ్బన్నలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిరిబత్తుల సీతారామయ్య, ఎన్‌వి.అప్పారావు, దానియేలు, కొండలరావు, భూషణం, నాగరాజు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

చాట్రాయి: కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త సమ్మెకు పిలుపు లో భాగంగా శుక్రవారం చాట్రాయి సెంటర్‌లో సమ్మె నిర్వహించారు. రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, అయ్యర్ల, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్, ఆశా కార్యకర్తల సంఘం నాయకులు పాల్గొని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సామాజిక చైతన్య వేదిక మండల కన్వీనర్ ఇవి.శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కొసరాజు అబ్బులు, చాగంటి రాజారావు, టిఎస్ఎం.సూరి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కొమ్ము ఆనందం, అయ్యర్ల జిల్లా కార్యదర్శి దుర్గం పుల్లారావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు ఒ.సుబ్బారావు, కె.కుమార్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

టి.నరసాపురం : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశ వ్యాప్తంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన గ్రామీణ భారత్ బంద్ శుక్రవారం ప్రశాంతంగా ముగిసింది. కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆంధ్రా బ్యాంకు, వెలుగు కార్యాలయం, సచివాలయం, అంబేద్కర్ సెంటర్‌లో కార్మికులు ఆందోళన నిర్వహించి బంద్ పాటించారు. ఈ బంద్‌కు వ్యాపారస్తులు షాపులు మూసి మద్దతు తెలిపారు. ఈ బంద్ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు అనుమోలు మురళీ, మడకం సుధారాణి పాల్గొన్నారు.

కలిదిండి : దేశవ్యాప్త గ్రామీణ భారత్ బంద్-పారిశ్రామిక సమ్మెలో భాగంగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుంచి ప్రధాన సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి, రాస్తారోకో చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శేషపు మహంకాళీరావు, వి.భాస్కరరావు, ఎస్.మహాలక్ష్మి, కె.రమాదేవి, జ్ఞానేషు, సత్యన్నారాయణ, బాలాజీ, అనిల్ కుమార్, కోట సత్యవతి, విజయ పాల్గొన్నారు.

మండవల్లి: బిజెపి అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా శుక్రవారం చేపట్టిన గ్రామీణ భారత్ బంద్-పారిశ్రామిక సమ్మె సందర్భంగా మండలంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు చెల్లాయమ్మ, అంగన్వాడీలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ద్వారకాతిరుమల : కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలు నిరసిస్తూ ద్వారకాతిరుమలలో సిఐటియు, రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. తొలుత స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుంచి ర్యాలీ ప్రారంభమై నినాదాలు చేసుకుంటూ ప్రధాన రహదారి గుండా దేవస్థానం మీదుగా అంబేద్కర్ విగ్రహంకి చేరుకున్నారు. అక్కడ జరిగిన సభలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు


కుక్కునూరులో..

ఎంఎస్.తులసి, అనంతలక్ష్మి, లలిత, ధనలక్ష్మి, రైతు సంఘం నాయకులు కట్ట భాస్కరరావు, సిపిఎం నాయకులు పి.నాగరాజు, మానుకొండ వీర్రాజు, దాని గడప రత్తయ్య పాల్గొన్నారు.

దెందులూరు: దేశవ్యాప్త సమ్మె సందర్భంగా మండలకేంద్రాల్లో నిరసన ర్యాలీలో భాగంగా స్థానిక దెందులూరు వెలమసెంటర్ నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ, ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించారు. ఐద్వా జిల్లా కార్యదర్శి ఎ.శ్యామలరాణి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పి.కామేశ్వరి, శైలజ, నాగేంద్ర, పార్వతి, రాజమణి, మాణిక్యం, మనీ, యేసు, కరుణ, రాజు సాయిదుర్గ, పేరాది, సుజాత, జానకి, స్వాతి పాల్గొన్నారు.

పోలవరం : భారత గ్రామీణ బంద్ విజయవంతంగా జరిగింది. ఏపి గిరిజన సంఘం, రైతు కూలీ సంఘం సంయుక్తంగా మండల కేంద్రంలో ఎర్రజెండాలతో ర్యాలీ నిర్వహిస్తూ వర్తక వ్యాపార సముదాయాలను మూయించారు. ఈ కార్యక్రమంలో ఏజెన్సీ గిరిజన సంఘం నాయకులు మిడియం పోశీరావు, కొమరం రామారావు పాల్గొన్నారు.

ఆగిరిపల్లి: గ్రామీణ భారత్ బంద్, పారిశ్రామిక సమ్మెలో భాగంగా ఆగిరిపల్లిలో పలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ నిర్వహించి, నిరసన కార్యక్రమం చేపట్టారు. సిఐటియు మండల కార్యదర్శి ఆర్.చంటి, కెవికె.ప్రసాద్, సిహెచ్.శివనాగరాజు, ఎం.నరేష్ పాల్గొన్నారు.

నిడమర్రు : మండలంలో గ్రామీణ భారత సమ్మె సందర్భంగా ప్రదర్శన నిర్వహించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నారపల్లి రమణారావు పాల్గొన్నారు.

కుక్కునూరు : దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా కుక్కునూరులో సిపిఎం, సిపిఐ, న్యూడెమోక్రసీ, సిఐటియు, కాంగ్రెస్ ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ చేసి అనంతరం ప్రధాన రహదారి వద్ద రాస్తారోకో నిర్వహించారు. సిపిఎం మండల కార్యదర్శి నాగేంద్రరావు, సిఐటియు మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్ పాల్గొన్నారు.

ముదినేపల్లి: దేశవ్యాప్త నిరసనలో భాగంగా శుక్రవారం ముదినేపల్లి గురజ సెంటర్‌లో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎస్.పద్మ, చిన్నం మాధవలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మణి, అరుణ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

మాసోత్సవాల ముగింపులో జిల్లా ప్రజా రవాణా శాఖాధికారి ఎన్‌విఆర్.వరప్రసాద్

ఏలూరు అర్బన్: రోడ్డు భద్రతా మాసోత్సవాలు సందర్భంగా గత నెల రోజులుగా సిబ్బందికి శిక్షణ తరగతులు, ట్రాఫిక్ నియమాలు, మంచి ఆహారపు అలవాట్లతో పాటు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశామని జిల్లా ప్రజా రవాణా శాఖాధికారి ఎన్‌విఆర్ వరప్రసాద్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ భద్రతా మసోత్సవ ముగింపు సభ శుక్రవారం ఏలూరు ఆర్‌టిసి గ్యారేజ్‌లో నిర్వహించారు. ఆర్‌టిసి జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ సంస్థలో డ్రైవర్ పాత్ర చాలా కీలకమైందన్నారు. బస్సు నడిపేటప్పుడు ఏకాగ్రత చాలా అవసరమని, దేశవ్యాప్తంగా జరిగేటువంటి ప్రమాదాల్లో కేవలం ఎపిఎస్ఆర్‌టిసి మాత్రమే అతి తక్కువ ప్రమాదాల జాబితాలో ఉందని, అందుకు అహర్నిశలు శ్రమిస్తున్న డ్రైవర్, సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. అంతేకాక ఈ సంస్థలో 33 సంవత్సరాల పాటు ఒక ప్రమాదం కూడా లేకుండా అద్భుతమైన చాకచక్యంతో కూడిన ప్రతిభావంతులైన డ్రైవర్లు ఉండటం విశేషమన్నారు. డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఎస్. శాంతకుమారి మాట్లాడుతూ మంచి అలవాట్లతో కూడిన జీవనాన్ని కొనసాగించాలన్నారు. ముఖ్య అతిథి జిల్లా ఎస్‌పి డి.మేరీ ప్రశాంతి మాట్లాడుతూ వారి తండ్రి కూడా ఆర్‌టిసి డిపో మేనేజర్‌గా చేశారని, ఆర్‌టిసితో తనకు మంచి అనుబంధం ఉందని తెలిపారు. అనంతరం ఉత్తమ డ్రైవర్లను శాలువాతో సన్మానించి, నగదు బహుమతి అందజేశారు. అలాగే మాసోత్సవాల సందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

ఎరువుల కొనుగోలులో ఆధార్ తప్పనిసరి

చింతలపూడి : ఎరువులు కొనుగోలు చేసేటప్పుడు రైతులు వారి ఆధార్ నెంబరు షాపు యజమానికి తెలియజేసి, రైతుల వేలిముద్రను ఈ పాస్‌లో నమోదు చేసుకుని ఎరువులు పొందాలని చింతలపూడి ఇన్‌ఛార్జి వ్యవసాయ సహాయకులు పిజి బుజ్జి బాబు అన్నారు. మండలంలో ఎరువులు షాపులను శుక్రవారం తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎరువులన్నింటికీ రాయితీ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎడి మీనా కుమారి పాల్గొన్నారు.

టూ వీలర్ ఎక్టివిటీ ఆవిష్కరణ

ఆగిరిపల్లి: శోభనాచల స్వామి తిరునాళ్ల సందర్భంగా మూత్తూట్ బ్లూ ఆధ్వర్యంలో టూ వీలర్ ఎక్టివిటీని రీజనల్ మేనేజర్ బాల చౌదర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ వడ్డీతో టూ వీలర్ రుణాలు, అతి తక్కువ వడ్డీతో బంగారంపై రుణాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా మేనేజర్ గోపాలరావు, మేనేజర్ ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులు ప్రారంభం

పోలవరం: మండలంలోని పాత పట్టిసీమ, కొత్త పట్టిసీమ, గూటాల గ్రామాల్లో సుమారు రూ.కోటి 30 లక్షలతో పక్కా డ్రైన్లు, సీసీ రోడ్లు, సొసైటీ గోడౌనులు, కొత్త పట్టిసీమలో నిర్మించిన కల్వర్టు, రైతు భరోసా కేంద్రం, పాత పట్టిసీమ వద్ద రూ.3 లక్షల ఎంపీ నిధులతో నిర్మించిన బస్సు షెల్టర్, తదితర అభివృద్ధి కార్యక్రమాలకు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల జెడ్‌పిటిసి ఛైర్మన్ గంటా పద్మశ్రీ ప్రసాద్ శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో పోలవరం ఎంఎల్‌ఎ తెల్లం బాలరాజు, ఏలూరు జిల్లా ఇన్‌ఛార్జి కారుమూరి సునీల్ కుమార్, పోలవరం ఇన్‌ఛార్జి తెల్లం రాజ్యలక్ష్మి, జిల్లా ఎంపిపి సంఘాల అధ్యక్షులు, పోలవరం ఎంపిపి సుంకర వెంకటరెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణంలో జరిగిన వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదు కోట్ల జనాభాలో కుటుంబ సభ్యులుగా వాలంటీర్లు మమేకమై ఉన్నారని, కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి సేవలు చేశారని, జగనన్న ప్రవేశపెట్టిన నవరత్నాలను ప్రజలకు చేరవేశారని, ప్రజా ప్రతినిధుల కంటే ప్రజలలో వాలంటరీలే గుర్తింపు తెచ్చుకున్నారని ఆయన కొనియాడారు. గ్రామ, వార్డు వాలంటీర్ల సేవకు సేవా మిత్రా, సేవా రత్న, సేవా వజ్ర పురస్కారాలను వాలంటీర్లకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫుడ్ కమిషనర్ మెంబర్ గంజి మాల దేవి, ఎంపిడిఒ జి.శ్రీను, సొసైటీ అధ్యక్షులు పాదం రాజాబాబు, అడ్డగర్ల సాయిబాబా పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి

ఏలూరు అర్బన్: పదిహేడు సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటుహక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఆ హక్కును వినియోగించుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గుత్తా గిరిబాబు సూచించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం స్వీప్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ప్రజాస్వామ్య ప్రక్రియకు ఆధారమైన ఎన్నికల్లో భాగస్వాములు కావడానికి ఓటుహక్కు పొందడం, వినియోగం వంటి అంశాలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. మండల రెవెన్యూ కార్యాలయం, కళాశాల పొలిటికల్ సైన్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఓటర్లను చైతన్య పరచడం, భాగస్వామ్యం చేయడం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ ఎల్.విద్యాసాగర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియపై విద్యార్థులకు అవగాహన కల్పించి, విద్యార్థులకు క్విజ్ పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం కె.అజయ్ కుమార్, ఉదయలక్ష్మి పాల్గొన్నారు.

'జగన్‌పాలనలో రాజధాని లేదు'

ప్రజాశక్తి - పెదపాడు

జగన్ పాలనలో రాష్ట్రానికి రాజధాని లేదు, యువతకు భవిష్యత్తు లేదని దెందులూరు మాజీ ఎంఎల్‌ఎ చింతమనేని ప్రభాకర్ అన్నారు. పెదపాడు మండలం ఏపూరులో 3వరోజు జరిగిన బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. చంద్రన్న అందిస్తున్న 6 గ్యారంటీలపై ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు లావేటి శ్రీనివాస్, క్లస్టర్ ఇన్‌ఛార్జి గుత్తా అనిల్ పాల్గొన్నారు.

వైఎస్ఆర్ జలకళ మోటార్ పంపుసెట్లు పంపిణీ

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

వైఎస్ఆర్ జలకళ పథకం కింద మండలంలోని నాలుగు పంచాయతీలకు 10 పంపు సెట్లు మంజురైనట్లు ఉపాధి హామీ అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారి జాన్ వెస్లీ అన్నారు. జీలుగుమిల్లికి 1, ములగలంపల్లి 2, వంకవారిగూడెం 5, తాటియాకులగూడెం 2 మొత్తం 10 బోర్లు మంజూరైనట్లు తెలిపారు. క్వాలిటీ కంట్రోల్ పరిశీలన అనంతరం స్థానిక ఎంపిడిఒ కార్యాలయానికి వచ్చినట్లు తెలిపారు. వీటిని ఎంపిపి కోర్స పోసమ్మ, జెడ్‌పిటిసి మల్లం వసంతరావు చేతుల మీదుగా శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కుంజా పార్వతి, మాజీ ఉప సర్పంచి సత్యనారాయణ, వైసిపి నాయకులు సిహెచ్.శ్రీను, కుంజా రాముడు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

రాజకీయాల నుంచి తప్పుకుంటున్నా..

టిడిపి సీనియర్ నాయకులు కాపా శ్రీనివాసరావు

నూజివీడురూరల్: రాజకీయాల నుంచి తాను పూర్తిగా తప్పుకుంటున్నట్లు టిడిపి సీనియర్ నాయకులు, మాజీ ఎఎంసి ఛైర్మన్ కాపా శ్రీనివాసరావు వెల్లడించారు. గత కొన్ని రోజులుగా సొంత పార్టీకి చెందిన కొందరు వ్యక్తులు సోషల్ మీడియాలో తనతో పాటు కుటుంబ సభ్యులపై వస్తున్న ట్రోల్స్, ఫేక్ పోస్టులపై శుక్రవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాసరావు స్పందించారు. 35 ఏళ్లుగా టిడిపిలో ఉంటూ పార్టీకి ఎన్నో సేవలు చేశానన్నారు. పార్టీకి ఇన్‌ఛార్జి లేని సమయంలో క్యాడర్ జారిపోకుండా సొంత ఖర్చులతో పార్టీని నడిపానని తెలిపారు. ఇటీవల కొందరు వ్యక్తులు బాధ కలిగించే పోస్టులు పెడుతున్నా హై కమాండ్ పట్టించుకోవడం ఎంతో వేదన కలిగిస్తుందని, ఇంతగా వేధించే ఈ రాజకీయాల్లో ఎందుకు ఉండాలి అని ప్రశ్నించారు. ప్రస్తుత ఇన్‌ఛార్జి పదేళ్లుగా పార్టీని అంటిపెట్టుకుంటున్నారని కొందరు అంటున్నారని, ఇన్‌ఛార్జి టిడిపి టికెట్ కోసం ఉన్నారు కానీ పార్టీ సేవకు కాదన్నారు. చంద్రబాబు పర్యటలో కాని, లోకేష్ పాదయాత్రలో కాని ఎవరేం చేశారో పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు తెలుసు అన్నారు. పార్టీకి దూరంగా ఉండి తులసి సీడ్స్ ఆర్గనైజర్‌గా రైతులకు సేవ చేస్తానన్నారు. తనని నమ్ముకున్న క్యాడర్‌కు నిత్యం అందుబాటులో ఉండి సహాయ, సహకారాలు అందిస్తానన్నారు. రాజకీయాలనుండి తప్పుకోవడానికి మరెన్నో కారణాలు ఉన్నాయని, త్వరలోనే వాటిని మీడియా ముఖంగా వెల్లడిస్తానని ఆయన పేర్కొన్నారు.

ధాన్యం బకాయిల సొమ్ము చెల్లించాలి

రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

రైతులకు, కౌలు రైతులకు ఖరీఫ్ ధాన్యం బకాయి సొమ్ములు వెంటనే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఏలూరు అన్నే భవనంలో ధాన్యం బకాయిలు రావాల్సిన బాధిత రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఏలూరు రూరల్ మండలం జాలిపూడి, కాట్లంపూడి గ్రామాలకు చెందిన రైతులు, కౌలు రైతులు జనవరి 12వ తేదీన ధాన్యం తోలారని, వారికి ట్రక్ షీట్స్ ఇవ్వడం జరిగిందని చెప్పారు. అందులో 21 రోజుల లోపుగా ధాన్యం సొమ్ములు చెల్లిస్తామని రాశారని అయితే రైతులు ధాన్యం తోలి 35 రోజులు కావస్తున్నా ఇంతవరకు ధాన్యం సొమ్మును చెల్లించకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నదాతలను ఆదుకోవాలని లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్‌కు వినతిని సమర్పించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రంగారావు, కోనాల దాసు, గంగిరాజు సత్యనారాయణ పాల్గొన్నారు.